నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
బుధవారం | ఏప్రిల్ 09, 2025 | www.navatelangana.com

యంత్రాలు ఉపయోగిస్తే చర్యలు : డీఎల్‌పీఓ

నవతెలంగాణ-కెరమెరి

ఉపాధి హామీ పనుల్లో యంత్రాలను ఉపయోగిస్తే చర్యలు తప్పవని డీఎల్‌పీఓ ఓమర్ హుస్సేన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మేట్లకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి మాట్లాడారు. పని కేటాయించే ప్రదేశంలో కూలీలకు తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ పాకెట్లు తదితర సదుపాయాలను కల్పించాలన్నారు. ఉపాధి పనులకు ఒకరికి బదులుగా మరొకరు హాజరు కాకూడదన్నారు. ప్రతి కూలీకి రూ. 307 కూలి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మేట్లకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఇందులో ఎంపీడీవో అంజాత్ పాషా, ఈజీఎస్ ఏపీఓ మల్లయ్య ఈసీ అక్య నాయక్ పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

జైపూర్ : ఇందారం ఎక్స్ రోడ్డు వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..మంచిర్యాల నుండి గోదావరిఖని వైపు ప్రయాణిస్తున్న కారును(ఎంహెచ్04ఈఎక్స్ 9440) చెన్నూర్ వైపు నుండి మంచిర్యాల వైపు వస్తున్న తుఫాన్ వాహనం(ఏపీ21టీఎక్స్ 0117) అతి వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సంధ్యారాణి మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంధ్యారాణితో పాటు కారులో ఉన్న ఆకాంక్ష్ తీవ్రంగా గాయపడ్డాడు. కరీంనగర్ జిల్లా ఇందుర్తికి చెందిన నడిగొట్టు కిరణ్ కుటుంబ సభ్యులతో కలిసి మంచిర్యాల పట్టణంలో శుభ కార్యానికి వచ్చి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



పెద్ద పులి ఆనవాళ్లు లేవు

కాసిపేట : మండలంలోని గోండుగూడ సమీపంలో పెద్ద పులి సంచారంపై ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని, పులికి సంబంధించిన ఎటువంటి ఆనవాళ్లు లభించలేదని ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని గోండుగూడ గ్రామ సమీపంలోని మందమర్రి, కాసిపేట సమీపంలో పెద్ద పులిని చూసినట్లు పలువురు కార్మికులు, స్థానికులు తెలపడంతో మళ్లీ పులి వచ్చిందోమోనని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ నాయక్ గోండుగూడ ప్రాంతంలో పర్యటించారు. పెద్ద పులి పాదముద్రలు, ఆనవాళ్ల కోసం వెతికారు. కాని ఎటువంటి ఆనవాళ్లు లేవని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. జనవరి, ఫిబ్రవరి నెలల మధ్య పలు గ్రామాల సమీపంలో పెద్దపులి సుమారు 15 రోజుల పాటు హల్‌చల్ చేసి ఆసిఫాబాద్ జిల్లాకు వెళ్లడంతో ఊపరి పీల్చుకున్నారు. ప్రస్తుతం మళ్లీ పులి పుకార్లతో ఒక్కసారిగా భయాందోళకు గురయ్యారు. వదంతులు వ్యాప్తి చేయవద్దని డిప్యూటీ రేంజర్ సూచించారు.

వేసవిలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలి



భైంసా : వేసవి కాలం దృష్ట్యా తాగు నీటి కోసం గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. మంగళవారం భైంసాలోని తన నివాసంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. మారుమూల గ్రామాల్లో భూగర్భ జలాలు అడగంటి పోయాయని, బోరు బావులు వేయించాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో సమస్యను గుర్తించి తక్షణమే ప్రతిపాదనలు పంపించాలన్నారు. మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీలు, మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యను పరిష్కరించాల్సిందిగా చెప్పారు. ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

సన్న బియ్యం పథకంతో పేదలకు చేయూత



నిర్మల్‌రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. మంగళవారం నిర్మల్ రూరల్ మండలం మేడిపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్దిదారులు రాజుల లక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు సన్న బియ్యం పథకంపై వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. సన్న బియ్యం పథకంలో పేదలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కుంట వేణుగోపాల్, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు సాద సుదర్శన్, కొరిపల్లి రామేశ్వర్‌రెడ్డి, గాండ్ల విలాస్, కుంట పద్మాకర్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సన్న బియ్యం పంపిణీ

భైంసా : రేషన్ బియ్యం ఇచ్చేది కేంద్రమేనని, కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని పాంగ్రి గ్రామంలో రేషన్ కార్డు లబ్దిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. కేవలం ట్రాన్స్‌పోర్ట్ నిధులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు పెట్టేది కేంద్రమేనని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఉపాధి హామీ ద్వారా కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు ఇస్తుందన్నారు. పాంగ్రి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని, తక్షణమే సిసి రోడ్ల నిర్మాణానికి రూ.25లక్షలు వెచ్చించనున్నట్లు చెప్పారు. గ్రామానికి ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే పట్టించుకోని విధంగా ఏడు సార్లు రావడంతో ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి, మాజీ సర్పంచులు ఆనందరావు పటేల్, రాందాస్, నాయకులు బాలాజీ పటేల్, రాజారాం పాల్గొన్నారు.

ఇంటర్ మూల్యాంకనం అధికారికి సన్మానం



ఆదిలాబాద్‌టౌన్ : ఇంటర్ మూల్యాంకన క్యాంప్‌ను ఇంటర్ బోర్డు అధికారి జాదవ్ గణేష్ కుమార్ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ గజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీజెఎల్‌ఏ 475) ఆధ్వర్యంలో సన్మానించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. క్యాంప్ ఆఫీసర్ నిష్పక్షపాతంగా విధులను కేటాయించి, క్యాంపులో సౌకర్యాలు మెరుగుపరచినందుకు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చట్ల ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంటర్ మూల్యాంకన క్యాంప్ ఆఫీసర్ గణేష్ మాట్లాడుతూ అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్స్, జూనియర్ లెక్చరర్స్ అందరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించినందుకు రాష్ట్రంలోనే ఆదిలాబాద్ క్యాంపుకు గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. అందరి సహకారంతోనే క్యాంపు విజయవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షకులు మొహసిన్, అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిలర్ రాథోడ్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కొండ గోవర్ధన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు వహీద్ ఖాన్, ఉపాధ్యక్షులు చౌహాన్ దేవిచంద్, తిరుపతిరెడ్డి, రవికాంత్, జాయింట్ సెక్రెటరీ సుధాకర్, నరేందర్‌రెడ్డి, కమిటీ అడ్వైజర్ షిండే జ్ఞానేశ్వర్, చేదల నరేష్, జిల్లా ముఖ్య నాయకులు నవీన్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, బి. శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

సైన్స్ డిగ్రీ కళాశాలలో ఎన్యువల్ డే పోటీలు

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఎన్యువల్ డే క్రీడా పోటీలను ప్రిన్సిపల్ సంగీత ప్రారంభించారు. విద్యార్థులకు క్రికెట్, ఖోఖో, క్యారం, చెస్ లాంటి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్రీడా పోటీలు నిర్వహించి ఉత్సాహపరచాలన్న దేశంతో క్రీడలను ప్రారంభించామని తెలిపారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు ఏర్పడతాయని తెలిపారు. ఇందులో కళాశాల అధ్యాపకులు జగ్రామ్, డాక్టర్ అరుణ్ కుమార్, రడారపు సంతోష్ కుమార్, బందారి ఆనంద్ పాల్గొన్నారు.

ఆర్జేడీ పదో తరగతి మూల్యాంకనం పరిశీలన

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి మూల్యాంకనం తీరును పరిశీలించడానికి ఆర్జెడి సత్యనారాయణరెడ్డి జిల్లాకు వచ్చారు. మూల్యాంకనం పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధులు సక్రమంగా నిర్వర్తించి మూల్యాంకనం విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పిఆర్టియు తెలంగాణ జిల్లా శాఖ పక్షాన ఆయనను స్వాగతించి పూలబొకేను అందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్, రూరల్ మండల అధ్యక్షుడు రవీందర్, జిల్లా కోశాధికారి ముజీబ్ పాల్గొన్నారు.

కార్మిక క్షేత్రం టూ కాశ్మీర్ బార్డర్..!

- లెఫ్టినెంట్‌గా ఉద్యోగంలో చేరి..మేజర్‌గా ఉద్యోగోన్నతి పొంది
- దేశ రక్షణలో మహిళా ఆర్మీ మేజర్ కామెర్ల మీనాక్షి





మేజర్‌గా ఉద్యోగోన్నతి పొందిన మీనాక్షికి చిహ్నం ధరింపజేస్తున్న ఆర్మీ ఉన్నతాధికారులు

ఆడ పిల్ల అంటే అమ్మ చాటు బిడ్డ..ఇది గతం. ప్రస్తుతం ఏ రంగమైనా సరే దూసుకుపోతున్నారు. ఆ కోవలోకే వస్తారు కామెర్ల మీనాక్షి. దేశ సరిహద్దుల్లో కఠినమైన విధులు నిర్వర్తిస్తూ శభాష్ అన్పించుకుంటున్నారు. మగవాళ్లతో సమానంగా రాత్రింబవళ్లు దేశ సరిహద్దులో కాపలా కాస్తూ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియేట్ వరకు చదివి అనంతరం హైదరాబాద్ యశోదా ఆసుపత్రిలో నర్సింగ్ చేసిన ఆమె నేరుగా ఆర్మీ ఉద్యోగంలో చేరింది. లెఫ్టినెంట్‌గా ఉద్యోగంలో చేరిన ఆమె ప్రస్తుతం ఆర్మీ మేజర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఉత్తరాఖండ్ దెహరాడూన్‌లో మొట్టమొదటగా ఉద్యోగంలో చేరి అనంతరం రాజస్థాన్ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పని చేశారు. ప్రస్తుతం కాశ్మీర్ సరిహద్దు రాజోరీలో మేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

నవతెలంగాణ-జైపూర్

కామెర్ల మీనాక్షి బాల్యం అంతా గోదావరిఖని సమీపంలో గల మంగళిపల్లిలో గడిచింది. 7వ తరగతి వరకు మంగళిపల్లిలో చదివిన మీనాక్షి 8 నుండి 12 వరకు బోథ్‌లో చదివారు. అనంతరం హైదరాబాద్‌లో బీఎస్సీ నర్సింగ్ చదివి ఆర్మీ ఉద్యోగం సాధించింది. 2018లో లెఫ్టినెంట్‌గా ఉద్యోగంలో చేరిన ఆమె 2017లో ఆకుదారి నాగరాజును పెండ్లి చేసుకున్నారు. సింగరేణి ఉద్యోగి అయిన కామెర్ల మల్లయ్య-రాధకు మూడవ సంతానం మీనాక్షి. నాగరాజు-మీనాక్షి దంపతులకు బాబు, పాప ఉన్నారు. ఆర్మీ మేజర్‌గా ఉద్యోగోన్నతి పొంది నెల రోజుల పాటు పాకిస్తాన్ బార్డర్(కాశ్మీర్)లో విధులు నిర్వర్తించారు. నెల రోజుల సెలవులపై సోమవారం రాత్రి సొంతూరు కుందారం వచ్చారు. భర్త నాగరాజు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ ఇద్దరు పిల్లలతో కుందారంలో ఉంటుండగా మీనాక్షి సెలవులపై వచ్చి పోతుంటారు.

ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఆర్మీ ఉద్యోగం

సింగరేణి కార్మిక కుటుంబం నేపథ్యం ఉన్న మీనాక్షి ఉద్యోగావకాశాల కోసం ఎదురు చూడకుండా వచ్చిన ఉద్యోగాన్ని వదలకుండా ఆర్మీలో చేరారు. ఆర్మీ అంటేనే దేశ సరిహద్దులో ఉంటూ దేశానికి భద్రత కల్పించడం అని తెలిసి కూడా ఏమాత్రమూ వెనుకంజ వేయలేదు. భర్త నాగరాజు ప్రోత్సాహంతో ఏడు సంవత్సరాలుగా కుటుంబానికి దూరంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్న మీనాక్షి నెల రోజుల సెలవుపై ఇంటికి చేరి పిల్లల ఆలనాపాలనలో నిమగ్నమయ్యారు. బార్డర్‌లో ఉంటూ ఎప్పుడు ఎక్కడ్నుండి ఆపద ముంచుకొస్తుందో తెలియక ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే మేజర్ మీనాక్షి ప్రస్తుతం స్వచ్ఛమైన పల్లె వాతావరణంలో సెలవులను ఆస్వాదిస్తోంది.



భర్త, పిల్లలతో..

నవ వధువు ఆత్మహత్య

శోక సంద్రంలో కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-మంచిర్యాల

కోటి ఆశలతో అత్తారింట అడుగుపెట్టి నవ వధువు పెండ్లయిన 22 రోజులకే అర్ధాంతరంగా తనువు చాలించిన ఘటన హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హాజీపూర్ మండలం టికన్నాపల్లి గ్రామానికి చెందిన కంది కవిత-శ్రీనివాస్ దంపతుల చిన్న కూతురు శృతి(21)ని పెద్దంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గర్షకుర్తి సాయికి ఇచ్చి గత నెల 16న వివాహం జరిపించారు. వరకట్నం కింద 8 తులాల బంగారు అభరణాలు, రూ.లక్ష నగదుతో పాటు వంట సామాగ్రి ఇచ్చారు. పెళ్లి జరిగిన వారం రోజుల నుంచి భర్త సాయితో పాటు అత్తామామ లక్ష్మి-శంకరయ్య మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారు. పెళ్లికి రూ.6లక్షలు ఖర్చు అయిందని, ఈ మొత్తాన్ని తల్లిదండ్రుల నుంచి తేవాలని శృతిని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో శృతి తల్లిదండ్రులు సోమవారం రాత్రి గొల్లపల్లికి వెళ్లి రూ.50వేలు సాయికి అందజేసి మిగతా సొమ్మును తొందరలోనే ఇస్తామని నచ్చజెప్పి ఇంటికెళ్లిపోయారు. తీవ్ర మనస్తాపానికి గురైన శృతి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. తెల్లవారు 6గంటలకు కుటుంబ సభ్యులు ఇంట్లో ఉన్న సమయంలో స్నానాల గదికి వెళ్లిన శృతి ఎంతసేపటికి బయటకు రాలేదు. భర్త సాయి వెళ్లి పిలవగా స్పందన లేదు. తలుపులు బద్దలు కొట్టి చూడగా చున్నీతో ఉరేసుకొని ఉంది. స్థానికులు యువతి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆత్మహత్యకు కారకులైన అత్తామామ, భర్తను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



రోధిస్తున్న కుటుంబ సభ్యులు, శృతి ఫైల్ ఫొటో(ఇన్‌సెట్‌లో)

కలెక్టర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని ఖోడద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం కలెక్టర్ రాజార్షిషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం, వంటశాలను, బియ్యం, నిల్వ గదులను పరిశీలించారు. ఏఐ ద్వారా అందిస్తున్న విద్యా బోధనను, విద్యార్థులు ఎలా ఉపయోగించుకుంటున్నారో పరిశీలిస్తూ, విద్యార్థికి కూడికలు, తీసివేతలు ఎలా చేయాలో స్వయంగా దగ్గరుండి బోధించారు. ప్రభుత్వం ప్రాథమిక విద్య బలోపేతం చేయుటకు ప్రాథమిక పాఠశాలలో వెనకబడిన 3, 4, 5 తరగతుల విద్యార్థులకు బేసిక్ లెక్కలు ఇంగ్లీష్ నేర్చుకోవడంతో పాటు వారిలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఏఐ బోధన ఎంతో సహాయకారిగా పని చేస్తుందన్నారు. విద్యార్థులకు దగ్గరుండి నేర్పించాలని ఉపాధ్యాయులను కోరారు. ఏఐ ఆధారిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, అందరితో సమానంగా చదువులో ముందుకు తీసుకెళ్లాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా దాదాపు 45 నిమిషాల పాటు విద్యార్థులతో గడిపి దగ్గరుండి ఎలా చేయాలో నేర్పించారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీఓ శేఖర్, మండల ఇన్‌చార్జి ఎంఈఓ వెంకట్‌రావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



కోడిగుడ్లతో వెళ్తున్న వ్యాన్ బోల్తా



నేరడిగొండ : మండలం కోరిటికల్ దాబా వద్ద మంగళవారం కోడిగుడ్ల లోడ్‌తో వెళుతున్న వ్యాన్ బోల్తా పడింది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... కోడిగుడ్లతో వ్యాన్ ఆర్మూర్ నుంచి మహారాష్ట్రలోని సర్థాని వెళుతుండగా కోర్టికల్ దాబా వద్ద అకస్మాత్తుగా ద్విచక్ర వాహనం కోడిగుడ్ల వాహనం ముందుకు రావడంతో కోడిగుడ్ల వాహనం డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేయడంతో కోడిగుడ్ల వాహనం ఒక్కసారిగా బోల్తా పడిందని తెలిపారు. అంతేకాకుండా కోడిగుడ్ల వాహనంలో ఇద్దరు వ్యక్తులు ఉన్నారని, అదృష్టవశాత్తు ఎటువంటి ప్రమాదం జరగలేదని అన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం : అల్లూరి కృష్ణవేణి



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి అన్నారు. మంగళవారం సోన్ మండలం జాఫ్రాపూర్, గంజాల్ గ్రామాల్లో జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్ని వర్గాలు సుఖసంతోషాలతో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో సోన్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేఖ, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వాసవి, గంజాల్ లక్ష్మి, గంజాల్ మాజీ సర్పంచ్ మొయినుద్దీన్, మాదాపూర్ మాజీ సర్పంచ్ రాజనరసింహరెడ్డి, అంబేకర్ ప్రసాద్, రమేష్‌రెడ్డి, భూమారెడ్డి, మల్లయ్య ముత్యం, బక్కన్న, సాయన్న, ప్రేమ్, రితీష్, లింగన్న, ముత్తన్న, దాసు పాల్గొన్నారు.

సారంగాపూర్ : మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని జై బాపు జై భీం, జై సంవిధాన్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి, భైంసా మార్కెట్ చైర్మన్ ఆనంద్‌రావ్ పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని చించోలి(బి), గోపాల్‌పేట్, సోనాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి హాజరయ్యారు. మహాత్మ గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలకు వివరిస్తూ, జై బాపు జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్, కిసాన్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోతారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, వెంకటరమణారెడ్డి, నవీన్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, మధుకర్, సత్యం, సత్యపాల్‌రెడ్డి, చందు, సురేందర్, భోజన్న, సలీం పాల్గొన్నారు.

వంద శాతం అక్షరాస్యతను విజయవంతం చేయాలి



నవతెలంగాణ - కాసిపేట

వంద రోజుల్లో వంద శాతం అక్షరాస్యతను విజయవంతం చేయాలని ఎంపీవో శేఖ్ సఫ్దర్ అలీ సూచించారు. మంగళవారం వంద రోజుల్లో వంద శాతం అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని విజయ లక్ష్మి అక్షరాస్యత, కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. కుట్టు శిక్షణ పొందుతున్న వాలంటీర్లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందరూ తప్పకుండా ప్రతి ఒక్కరు ఐదుగురికి చదువు చెప్పాలని, కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించాలన్నారు. అక్షర దానం చేయడం వలన మనకు ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. చదువు నేర్చుకున్న వారు జీవితంలో ఎప్పటికీ మర్చిపోరని, కుట్టు శిక్షణ ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చని పేర్కొన్నారు. కలెక్టర్ ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతి ఒక్కరూ చదువు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా మండల డీఆర్పీ బండ శాంకరి, స్కూల్ అసిస్టెంట్ కృష్ణ గోపాల్‌రావు, పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్, అంగన్వాడీ టీచర్ సంగీత, మహిళలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని లేదంటే ఈనెల 19 తర్వాత ఏ క్షణమైనా నిరవధిక సమ్మెకు వెళ్లనున్నట్లు పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసును జిల్లా పంచాయతీ కార్యాలయంలోని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన గ్రీన్ ఛానల్ ద్వారా ఒకటో తారీకు వేతనాలు చెల్లించాలని, సుప్రీంకోర్టు జీవో ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకి, స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల కల్పించాలని, 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మోరేష్, జిల్లా ఉపాధ్యక్షులు నాగేష్, తిప్ప ప్రకాష్, రవి పాల్గొన్నారు.

పురుగులమందు తాగి యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-బేల

మండలంలోని మసాల-బి గ్రామానికి చెందిన కొట్నాక్ నర్సింగ్(19) పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ దివ్య భారతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం..నర్సింగ్ కొన్ని నెలలుగా కడుపునొప్పితో బాధ పడుతున్నాడు. నొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది 5న ఇంటి ఆవరణలో పురుగులమందు తాగి పడి ఉండడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆదిలాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. తండ్రి రామ్‌జీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
బుధవారం | ఏప్రిల్ 09, 2025 | www.navatelangana.com

అభ్యర్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు, రంగోలి పోటీలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ సల్ల విజయబాబు పాల్గొని మాట్లాడారు.



మహనీయుల జీవిత చరిత్రలు చదవాలన్నారు. వారు చూపిన ఆశయాలను సాధించాలని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. సమాజంలో అందరిని గౌరవించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు ప్రవీణ్ కుమార్, రమేష్, ఫ్యాకల్టీ గంగాధర్, అభ్యర్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని కుమారి గ్రామం నుంచి గాజిలి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మంజూరు చేసిన రూ.2 కోట్ల 19 లక్షలతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రోడ్ల అభివృద్ధి జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.



జొన్న పంటలను పరిశీలించిన కలెక్టర్



జొన్న కంకులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని ఖోడద్ గ్రామ రైతుల జొన్న పంటలను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. జొన్న పంట కోస్తున్న తీరును స్వయంగా దగ్గరుండి పరిశీలించి, రైతులను అడిగి తెలుసుకుని, జొన్న కంకులు ఎన్ని కిలోలుగా ఉన్నాయో స్వయంగా తూకం వేసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలతో దిగుబడి అంచనా వేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో రైతులు ఎక్కువగా జొన్న పంట సాగు చేయడం జరిగిందన్నారు. ఎకరానికి ఎన్ని కిలోలు పంట వస్తుందన్న అంచనాలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని అన్నారు. పంట కోత ప్రయోగం క్రాప్ కటింగ్, ఒక గ్రామం లేదా ప్రాంతంలో పంట దిగుబడిని అంచనా వేయడానికి ఉపయోగించే ఒక పద్ధతన్నారు. ఇది పంట దిగుబడిని లెక్కించేందుకు ఒక ప్రామాణికమైన విశ్వసనీయమైన పద్ధతిగా పరిగణించబడుతుందన్నారు. పంట దిగుబడిని అంచనా వేయడానికి. పంటల బీమా, పంటల ఉత్పత్తి, ఆహార భద్రత వంటి విషయాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడే సమాచారాన్ని అందించడానికి, జాతీయ స్థాయిలో పంట దిగుబడిని అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. పంట పండిన పొలంలో ఒక నిర్దిష్ట ప్రాంతం (సాధారణంగా 1 చదరపు మీటర్)ను ఎన్నుకోవడంతో పాటు ఆ ప్రాంతంలోని పంటను కోసి, దాని బరువును, దిగుబడిని కొలవడం ఈ సమాచారాన్ని ఉపయోగించి, ఆ ప్రాంతంలోని మొత్తం పంట దిగుబడిని అంచనా వేయడం జరుగుతుందని తెలిపారు. పంట కోత ప్రయోగం ద్వారా లభించే ప్రయోజనాలు పంటల దిగుబడిని ఖచ్చితంగా అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. పంటల బీమా, ఇతర వ్యవసాయ కార్యక్రమాల ప్లానింగ్‌కు ఉపయోగపడుతుందన్నారు. పంటల దిగుబడిని పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుందని అన్నారు. పంట కోత ప్రయోగాలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పంట కోత ప్రయోగాల ద్వారా సేకరించిన సమాచారాన్ని, ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని, సుమారు లక్ష ఎకరాలలో జొన్న పంటను వేయడం జరిగిందనీ, త్వరలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజ్ మోహన్, సీపీఓ వెంకట రమణ, ఎంపీడీఓ, శేఖర్, వ్యవసాయశాఖ అధికారులు ప్రమోద్‌రెడ్డి, రైతులు చిలుకూరి లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆనంద్, మల్లయ్య, గ్రామస్తులు, రైతులు ఉన్నారు.



తూకం వేసిన జొన్న కంకులను పరిశీలిస్తున్న కలెక్టర్

రోడ్ ట్యాక్స్‌ను విధిగా కట్టాలి

● డీటీసీ రవీందర్ కుమార్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



వాహనదారులు రోడ్డు, లైఫ్ ట్యాక్స్‌ను విధిగా చెల్లించాలని డీటీసీ రవీందర్‌కుమార్ అన్నారు. మంగళవారం డీటీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వార్షిక లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా డీటీసీ మాట్లాడుతూ వాహనదారులు లైఫ్ ట్యాక్స్‌తో పాటు క్వాటర్లీ, ఈయర్లీ ట్యాక్స్‌ను చెల్లించాలన్నారు. ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 ఆర్థిక సంవత్సరంలో రవాణ శాఖకు ఇచ్చిన లక్ష్యాన్ని 90 శాతం పూర్తి చేశామని తెలిపారు. బోరజ్ చెక్‌పోస్టు వద్ద 12 మంది ఇన్స్‌పెక్టర్లు ఉండాల్సి ఉండగా 10 మంది లక్ష్య సాధనకు కృషి చేశారన్నారు. వాహనాలు నిలిపి ఉన్న వివరాలను ఆర్టీఓ కార్యాలయంలో తెలియజేస్తే దానికి సంబంధించి ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కానీ చాలా మంది వాటి వివరాలను తెలియజేయడం లేదన్నారు. ఫిట్నెస్ కోసం ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు చేయడం జరుగుతుందని, కలెక్టర్ గుడిహత్నూర్ వద్ద స్థలం కేటాయించారని తెలిపారు. మైనార్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసు నమోదవుతుందన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తు సురక్షితంగా ఇండ్లకు చేరుకోవాలని సూచించారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ-బేల

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఫైజుల్లా ఖాన్ అన్నారు. మంగళవారం మండలంలోని పాటన్ గ్రామంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని అన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్‌ను కించపరిచే విధంగా హోంశాఖ మంత్రి మాట్లాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంట నారాయణరెడ్డి, గేడం గులాబ్, పురుషోత్తంరెడ్డి, దొటే అనిల్, రాంరెడ్డి, నానాజీ, శ్రీనివాస్‌రెడ్డి, అబ్బాస్, ఉద్ధవ్, ప్రశాంత్, భారత్ పాల్గొన్నారు.

రాజ్యాధికారం అందించడానికి రథయాత్ర



నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ రాష్ట్రంలో 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు హక్కులు, రాజ్యాధికారం అందించడానికి లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రని డీఎస్పీ జిల్లా కన్వీనర్ రామగిరి రవీందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ చైతన్యం లేకుండా అగ్రకుల భూస్వాముల చేతుల్లో బలైతు వస్తుందన్నారు. గత 14 ఏండ్లుగా డాక్టర్ విశారదన్ మహరాజ్ పాదయాత్రలు సభలు సమావేశాల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ చైతన్యం భారత రాజ్యాంగ విలువలు ప్రచారం చేస్తూ, వస్తున్నారని గుర్తు చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కాలేజ్ గ్రౌండ్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున ఏప్రిల్ 14న ఈ మాభూమి రథయాత్ర ప్రారంభ సభ ఉంటుందని తెలిపారు. ఈ సభకు నిర్మల్ జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, విద్యావంతులు, మేధావులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పూలే, అంబేద్కర్, కాన్సీరాం మార్గమే విముక్తి మార్గమని, అది కేవలం ధర్మసమాజ్ పార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీల నాయకత్వంలోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు షేక్ నయీం, సొన్న భూమేష్, రాజు, కత్తి, శేకర్ పాల్గొన్నారు.

పల్సి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి



నవతెలంగాణ-కుభీర్

మండలంలోని పల్సి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని స్థానికులు మంగళవారం మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, తహసీల్దార్ రామచందర్, ఎంపీడీఓ నవనీత్ కుమార్‌లకు వినతిపత్రాలను అందజేశారు. అన్ని అర్హతలు ఉన్న పల్సి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని, గత కొన్ని సంవత్సరాల నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పల్సి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించకపోతే నిరసన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. గతంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రజాప్రతినిధులు నిలబెట్టుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



నవతెలంగాణ-ఖానాపూర్

న్యాయవాదులపై దాడికి నిరసనగా మంగళవారం ఖానాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సురేష్, న్యాయవాదులు మాట్లాడుతూ తెలంగాణలో ఇద్దరు న్యాయవాదులు గోదావరిఖనికి చెందిన న్యాయవాది నూతి సురేష్ రంగారెడ్డికి చెందిన ముజ్తా అలీ, ఆంధ్ర భీమవరంకు చెందిన కృష్ణలను వివిధ సంఘటనలలో జరిగిన క్రూరమైన దాడులను ముక్త కంఠంతో ఖండిస్తున్నామని అన్నారు. న్యాయం కోసం నిరంతరం పోరాటం చేసి న్యాయవాద మిత్రులపై తరచు దాడులు జరగటం హేయమైనదన్నారు. వీలైనంత త్వరగా న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని, తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఏజీపీ ఆసిఫ్ అలీ, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, పి. రాజలింగం, వెంకట మహేంద్ర, బశెట్టి శివ, కమలాకర్, షబ్బీర్ పాషా, సలీం ఖాన్, సిలివేరి వేణు, భూమి రవి, ఎర్ర రవి పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నిర్మల్ పట్టణంలో భాగ్యనగర్ కాలనీలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ అన్నారు. మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా నడిబొడ్డున భాగ్యనగర్‌లో ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహిస్తూ, విద్యార్థులపై అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై డీఈఓకు వినతిపత్రం అందజేసినప్పటికీ, నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోలేదన్నారు. ఈ విధంగా కొనసాగితే నారాయణ పాఠశాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్, గంగాధర్, గోపి, సత్యం, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

అకాల వర్షంతో నష్టపోయిన జొన్న పంట పరిశీలన

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని కుమారి గ్రామంలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. గ్రామంలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతు వెంకటరమణ జొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే సంబంధిత అధికారిని పిలిచి వారితో మాట్లాడి నష్టపోయిన రైతులను తగిన న్యాయం చేయాలన్నారు. నష్టపోయిన పంటల డాటాను తనకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● కలెక్టర్ అభిలాష అభినవ్

● తర్లపాడు గ్రామంలో కలెక్టర్ సహపంక్తి భోజనం



సన్న బియ్యం లబ్దిదారు ఇంట్లో భోజనం చేస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నవతెలంగాణ-ఖానాపూర్

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మండలంలోని తర్లపాడు గ్రామంలో సన్న బియ్యం లబ్దిదారులైనా పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ దంపతుల ఇంట్లో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారు కుటుంబ సభ్యులతో కలెక్టర్ ముచటిస్తూ, వృత్తి, వారి పిల్లల చదువుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆమె తెలిపారు. పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి తినడం ఆనందాన్ని కలిగించిందన్నారు. సన్నబియ్యం నాణ్యత, రుచికి సంబంధించిన వివరాలను పలువురు లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరూ ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన బియ్యాన్ని దళారులకు అమ్మవద్దని సూచించారు. రేషన్ బియ్యం తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అర్హులైన గ్రామస్తులంతా ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నింటికీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఎంపీడీఓ కార్యాలయంలో తమ దరఖాస్తులు అందజేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు రుణాలు పొంది స్వయం ఉపాధిని పొందాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామన్నారు. సన్నబియ్యం లబ్దిదారులు మాట్లాడుతూ తమ ఇంటికి కలెక్టర్, అధికారులు భోజనానికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా కలెక్టర్‌కు, కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ఎస్సీ కాలనీలో పర్యటించిన కలెక్టర్ కాలనీవాసుల సౌకర్యాలను, వారికి ఉన్న సమస్యల గురించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యల వివరాలను కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిస్తామని కాలనీ వాసులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, ఖానాపూర్ తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సునీత, ఎంపీఓ రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి రాజ్వనా, సిబ్బంది, పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-నిర్మల్



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలను చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ అన్నారు. మంగళవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు మూడు నెలల నుంచి చెల్లించకపోవడంతో ఆ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల నెల చెల్లించకపోతే అతి తక్కువ వేతనాలతో కాలం వెల్లదీస్తున్నటువంటి కార్మికులు, ఉద్యోగులు ఏ విధంగా కుటుంబాలను నడుపుతారని ప్రశ్నించారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు నెలల తరబడి పెండింగ్ పెట్టడం వల్ల ఉపాది కూలీలు ఉపాధి హామీ పనికి పోవడానికి జంకుతున్నారని వెల్లడించారు. ఈ విధంగా వేతనాలు చెల్లించడం ఆలస్యం చేసినట్లయితే ఉపాది పనులు బంద్ అవుతాయని, కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నదని విమర్శించారు. ఉపాధి హామీ పనులను క్రమక్రమంగా ఎత్తివేయడంలో కుట్రలో భాగమే వేతనాలు సరైన సమయంలో చెల్లించకపోవడమని వెల్లడించారు. వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, జిల్లా నాయకులు తిమ్మాపురం ముత్తన్న పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● ఏఎస్పీ అవినాష్ కుమార్



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ అవినాష్ కుమార్

నవతెలంగాణ-కుభీర్

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ అవినాష్ కుమార్ సూచించారు. ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు మండలంలోని చొండి గ్రామంలో భైంసా రూరల్ సీఐ నైలు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. పోలీస్ బలగాలతో గ్రామంలో ప్రతి ఇంటి ఇంటికి తనిఖీ చేశారు. ఇందులో 57 బైకులు, 5 ఆటోలు, 1 కారుకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో వాహనాలను సీజ్ చేసి, వారికి తగిన జరిమానా విధించామన్నారు. అనంతరం గ్రామపంచాయతీ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు. నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషించే సీసీ కెమెరాలను గ్రామంలోని ప్రధాన వీధులలో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. యువకులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ చూపి జీవితంలో స్థిరపడాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సైలు రవీందర్, అశోక్, శంకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కుమురంభీం ఆసిఫాబాద్
బుధవారం | ఏప్రిల్ 09, 2025 | www.navatelangana.com

పేదింటి ఆడ పిల్లల పెళ్లికి సాయం

నవతెలంగాణ-కాగజ్‌నగర్



పేదింటి ఆడ పిల్లల పెళ్లికి ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తుందని ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాల్లో 314 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, ఆర్ఐ సిద్ధార్థ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, సీనియర్ అసిస్టెంట్ ప్రమీల పాల్గొన్నారు.

జిల్లాలో అవినీతి తిమింగలం..?

- అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో డబ్బులు వసూలు..?
- పోలీసులను ఆశ్రయించే దిశగా బాధితులు

ఆసిఫాబాద్ : జిల్లాలో ఇప్పటికే కొన్ని శాఖల్లో అవినీతి పేరుకు పోతుండడంతో పాటు తాత్కాలిక ఉద్యోగుల దగ్గర నుండి డబ్బులు వసూలు కొనసాగుతుంది. తాజాగా జిల్లాలోని ఓ శాఖలో జిల్లా స్థాయి అధికారి తమ శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రూ.2లక్షలకు పైగా ఒక్కొక్కరి నుండి వసూలు చేసినట్లు తెలుస్తోంది. సదరు ఉద్యోగి ఉద్యోగాలు ఇప్పియ్యకపోగా డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే కూడా స్పందించకపోవడంతో విసిగివేసారిన బాధితులు పోలీసులను ఆశ్రయించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే జరిగితే ఇప్పటికే జిల్లాలో అనేక శాఖల్లో బాధితులకు న్యాయం జరగకపోగా ఈ శాఖలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందనే విషయం బట్టబయలవుతుంది. జిల్లా స్థాయి అధికారి స్పందించకుంటే బాధితులు పోలీసులను ఆశ్రయించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది.

కుక్కల దాడిలో దుప్పి మృతి

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



కుక్కల దాడిలో దుప్పి మృతి చెందినట్లు ఫారెస్ట్ సెక్షన్ అధికారి జగన్మోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎల్లూర్ శివారులో పొలాల్లో పొలం యజమాని ఉదయం పొలానికి వెళ్లాడు. అక్కడ మృతిచెందిన దుప్పిని చూసి సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి అటవీ అధికారులు వెళ్లారు. దుప్పి మృతదేహానికి పంచనామా నిర్వహించి కననం చేసినట్టు ఫారెస్ట్ సెక్షన్ అధికారి జగన్‌మోహన్ తెలిపారు. ఆయన వెంట బీట్ అధికారి దినేష్, వాచర్‌లు పాల్గొన్నారు.

తెలంగాణ అమరుడు వేణుకుమార్ వర్ధంతి



నవతెలంగాణ-రెబ్బెన

తెలంగాణ మలి దశ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన తెలంగాణ మలి దశ ఉద్యమ కారుడు, అమరుడు తాళ్లపల్లి వేణుకుమార్ గౌడ్ గారి 13వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో నిర్వహించారు. మంగళవారం బస్టాండ్ సమీపంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేణుకుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వక్తలు, ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసుకున్న వేణుకుమార్ గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ, వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో వేణుకుమార్ తండ్రి తాళ్లపల్లి ప్రభాకర్ గౌడ్, తహసీల్దార్ రామ్మోహన్ రావు, ఎస్సై చంద్రశేఖర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మోడెం సుదర్శన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ సంతోష్, తెలంగాణ ఉద్యమకారులు మోడెం చిరంజీవి గౌడ్, శంకరమ్మ పల్లె రాజేశ్వర్ రావు, బొడ్డు రమేష్, మాజీ సర్పంచ్ అహల్యదేవి, ఎంపీటీసీ పెసరి మధునయ్య, వేణుకుమార్ మిత్రులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రంగనాయక ఆలయ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్సీ దండే విఠల్



నవతెలంగాణ-బెజ్జూర్

బెజ్జూర్ రంగనాయక ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండేవిఠల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రంగనాయక దేవాలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగనాయక ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు రంగనాయక అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ దండేవిఠల్‌ను శాలువ, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు మహేష్, మాజీ సర్పంచ్ జెగ్గా గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్, నాయకులు రాణాప్రతాప్, మహేష్, పెంటయ్య, సుధాకర్ గౌడ్, సామల రాజన్న, రంగు సురేష్ గౌడ్, గుమ్మల శ్రీనివాస్, రేణిగుంట్ల పెంటయ్య, విశ్వేశ్వరరావు, నహీర్ అలీ, బాపురావు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

నవతెలంగాణ-కెరమెరి



బీజేపీని గ్రామ స్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ మండల కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో బీజేపీ స్థాపన దివాస్ కార్యక్రమ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థాపన దివాస్ కార్యక్రమం ఈనెల 6 నుంచి 12 వరకు ప్రతి గ్రామంలో జరగనున్నాయని తెలిపారు. ప్రతి బూత్, గ్రామంలో విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సెడ్మాకి తుకారం, వేణు, వెంకటి పాల్గొన్నారు.

హనుమాన్ స్వాములకు ఎమ్మెల్సీ భిక్ష

నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలోని రంగనాయక దేవాలయ ప్రాంగణంలోని హనుమాన్ ఆలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు మంగళవారం భిక్ష ఏర్పాటు చేశారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. హనుమాన్ విగ్రహానికి అభిషేకం చేసినంతరం హనుమాన్ స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ సిడం గణపతి, మాజీ జడ్పీటీసీ పందరం పుష్పలత, మాజీ సర్పంచ్ జెగ్గా గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్, కాంగ్రెస్ నాయకులు నాహీర్ అలీ, విశ్వేశ్వరరావు, పెంటయ్య, సామల రాజన్న అంజన్న, స్వాములు పాల్గొన్నారు.

హాల్టింగ్ లేక అవస్థలు

- స్టేషన్ ఉన్నా ఆగని రైలు
- అధికారులు, నాయకులకు విన్నవించినా ఫలితం శూన్యం
- ఆర్థికంగా భారమవుతుందంటున్న జనం.. హాల్టింగ్ కల్పించాలని డిమాండ్



సిర్పూర్ రైల్వే స్టేషన్

నవతెలంగాణ-సిర్పూర్

రాష్ట్ర అసెంబ్లీలో మొదటి స్థానం, అంతరాష్ట్ర సరిహద్దు సిర్పూర్ నియోజవర్గ కేంద్రంలో రైల్వే స్టేషన్ ఉన్నప్పటికీ హాల్టింగ్‌లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కేవలం రెండు ప్యాసింజర్ రైళ్లకు మాత్రమే హాల్టింగ్ ఉండటంతో మహారాష్ట్ర, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్లాలంటే తంటాలు పడాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు.

ఆర్థికంగా భారమవుతోంది

బెజ్జూర్, చింతలమానపల్లి, కౌటాల మండలాల నుండి హైదరాబాద్, ఇతర నగరాలకు వెళ్లాలంటే సిర్పూర్ మండలమే ప్రధాన కూడలి. ఆయా మండల ప్రజలకు మహారాష్ట్రలో ఎక్కువ కుటుంబ సంబంధాలు ఉన్నాయి. హైదరాబాద్, చంద్రపూర్, నాగ్‌పూర్ వంటి పట్టణాలకు వెళ్లాలంటే కాగజ్‌నగర్ వెళ్లి అక్కడి నుంచి రైలు, రోడ్డు మార్గం ఆశ్రయించాల్సివస్తోంది. ఉదాహరణకు : సిర్పూర్ నుంచి భాగ్యనగర్ ట్రేన్ ద్వారా సికింద్రాబాద్ వెళ్లేందుకు రూ. 125 వరకు ఖర్చవుతోంది. అదే రోడ్డు మార్గమైతే రూ.700 వరకు ఖర్చవుతోంది. బస్సు నేరుగా సిర్పూర్ నుంచి ఉండగా, రైలులో వెళ్లాలంటే మాత్రం సిర్పూర్ నుంచి కాగజ్‌నగర్ వెళ్లాల్సివస్తోంది. అర్ధరాత్రి 2 గంటలకు సిర్పూర్ నుంచి బయల్దేరి 4 గంటల వరకు కాగజ్‌నగర్ చేరుకుని అక్కడి రైలులో హైదరాబాద్ వెళ్లాల్సివస్తోంది. దీంతో సమయం వృథా అవడంతో పాటు దూర, ఆర్థికంగా భారమవుతోంది. మహారాష్ట్ర వెళ్లాలంటే సైతం అదే పరిస్థితి ఉంది. రైలు కంటే బస్సుకి రెట్టింపు డబ్బులు వెచ్చించాల్సి వస్తోంది. గతంలో సిర్పూర్ రైల్వే స్టేషన్ నుంచి భాగ్యనగర్, నాగపూర్ ప్యాసింజర్ హాల్టింగ్ ఉండేవి. కరోనా మహమ్మారి కారణంగా ఆ సమయంలో వీటి హాల్టింగ్‌ను రద్దు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ రైళ్ల హాల్టింగ్ ఊసే లేదు..

పట్టించుకునే నాథుడు కరువు..

మూడు మండలాలకు చెందిన విద్యార్థులు హైదరాబాద్, విజయవాడ, చంద్రపూర్ వంటి పట్టణాలకు వెళ్లి ఉన్నత చదువులు చదువుతున్నారు. అలాగే నిరుద్యోగులు ఉపాధి కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లి కుటుంబాలను పోషించుకుంటున్నారు. వ్యాపారస్తులు సరుకులను తేవడానికి నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారు. సరియైన ప్రయాణ సాధనాలు లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గోడు వెల్లడిస్తున్నారు.

శాపంగా నాయకులు, అధికారుల తీరు..

రాష్ట్రంలో వివిధ మండలాలు, పట్టణాలు, నగరాలు, గ్రామాలు అభివద్ధి దిశలో ముందుకు వెళుతుంటే సిర్పూర్ నియోజకవర్గం మాత్రం అభివృద్ధికి ఆమడదూరం వెళ్తుంది. ఇందుకు నాయకులు, అధికారుల నిర్లక్ష్య ధోరణే వంద శాతం కారణమనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. అభివృద్ధికి కృషి చేయాల్సిన నాయకులు పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అనంతరం వాటి ఊసెత్తడం లేదు. అసమర్థ పాలకులు, అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారింది. ఇప్పటికైనా నాయకులు, అధికారులు ఆలోచన చేసి అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల ప్రధాన సమస్యను గుర్తించి పరిష్కరించాలని కోరుతున్నారు.

రైళ్లు హాల్టింగ్ ఇవ్వండి

ఇఖత్ హుస్సేన్, సిర్పూర్(టి)



సిర్పూర్ రైల్వే స్టేషన్‌లో గతంలో జనతా ఎక్స్‌ప్రెస్, భాగ్యనగర్ నాగపూర్ ప్యాసింజర్ హాల్టింగ్‌లో ఉండేవి. ప్రస్తుతం రెండే రైలు హాల్టింగ్‌లో ఉన్నాయి. దీంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నాం. రైళ్ల హాల్టింగ్ గురించి రైల్వే ఉన్నత అధికారులకు విన్న వినిపించినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైలు హాల్టింగ్ ఇవ్వాలని కోరుతున్నా.

హైదరాబాద్ వెళ్లాలంటే ఇబ్బంది

దొంగ్రి మాణిక్‌రావు, నిరుద్యోగి దోర్పల్లి



నేను హైదరాబాద్‌లో ఉంటూ ఉన్నత ఉద్యోగుల కోసం ప్రిపరేషన్ అవుతున్న. ఏదైనా అవసర నిమిత్తం ఇంటికి వచ్చి తిరిగి వెళ్లాలంటే ఆరోజు నరకమే కనబడుతుంది. రవాణ సౌకర్యం కల్పించడంలో పాలకులు చొరవ తీసుకోకపోవడం బాధాకరం. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి ప్రయాణ సాధనాలు ఏర్పాటు చేయాలి.

సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-వాంకిడి



బియ్యం పంపిణీ చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డీఆర్ డిపోలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారుడు సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యతతో కూడిన సన్నబియ్యం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, రేషన్ డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా సక్రమంగా కార్డుదారులకు అందజేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ చర్యలను పరిశీలించారు. వేసవికాలం అయినందున సకాలంలో మొక్కలకు నీటిని అందించాలని, మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని నర్సరీ నిర్వాహకులు, పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై వివక్ష చూపడం సరికాదు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్‌పీ



మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కార్మికులపై సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం వివక్ష చూపడం సరికాదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికులు చేసే పని ఒక్కటైనప్పుడు ఒకే వేతనం అందించాలన్నారు. స్థానికేతరులకు అధిక వేతనం ఇవ్వడం పై అసహనం వ్యక్తం చేశారు. యాజమాన్యం కార్మిక హక్కులను కాలరాస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వం పేపరుమిల్లుకు కరెంటు సరఫరాలో యూనిట్‌కు రూ. 1.75,కలపకు రూ. 1000, జీఎస్టీలో రాయితీ, మార్కెటింగ్‌లో 35 శాతం రాయితీ, పెద్దవాగు నుంచి ఉచితంగా నీరు ప్రకటించిందని గుర్తు చేశారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం మిల్లును తిరిగి తెరిపించిందన్నారు. రాబోయే యూనియన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్మికుల పక్షాన నిలబడుతుందన్నారు. కార్మికుల జీతం పెంచాలని, లాభాల్లో సమాన వాటా ఇవ్వాలని, సెలవుల సంఖ్య పెంచాలని, క్యాంటిన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15న పేపర్‌మిల్ కార్మికుల సమక్షంలో మేధోమదన సదస్సు నిర్వహిస్తామన్నారు. ఇందులో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, మోహిస్, అంబాల ఓదేలు, గోగర్ల కన్నయ్య, సీపీ రాజ్‌కుమార్, ఉద్యోగులు జిల్లా రాగులయ్య, మినాజ్, రాజు పాల్గొన్నారు.

24న పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-సిర్పూర్(టి)



పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 24న టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్టు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జాదవ్ సుభాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని ప్రగతి నగర్‌లో వందలాదిమంది తల్లిదండ్రులు లేని, గ్రామీణ నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ఉచిత విద్యను అందిస్తుందన్నారు. ఇప్పటికే ఐదవ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యార్థులు హాస్టల్ సౌకర్యంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచేత నాణ్యమైన విద్య ఉచితంగా అందిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సహకారంతో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 24న ఉదయం 9:30 గంటలకు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 4, 5, 6 తరగతులకు చెందిన విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు, ఈ పరీక్ష లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రవేశంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. పరీక్ష నిర్వహణ, పరీక్ష కేంద్రం వివరాల కోసం జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా, మండల బాధ్యులను ఏప్రిల్ 18 సాయంత్రం 8 గంటల వరకు సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు వివరాలకు జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికిమారి సెల్ 9493257868, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి ఊషన్న 9110348184, జిల్లా ఉపాధ్యక్షులు ఇందురావు 8074258665ను ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హరీష్, ఉపాధ్యక్షురాలు సబీనా బేగం, మండల బాధ్యులు రమణ, స్వప్న, ఐశ్వర్య పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నూతనంగా ఆసిఫాబాద్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన రాపర్తి రవీందర్ దంపతులను ట్రస్మా ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిగా రవీందర్ అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవన్నారు. రెండోసారి అధ్యక్షునిగా ఎన్నిక కావడమే ఆయన సేవలకు గొప్ప గుర్తింపని కితాబునిచ్చారు. అనంతరం రవీందర్ మాట్లాడుతు జిల్లాలో ప్రయివేట్ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందించటం అభినందనీయమని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్య విద్యార్థులకు సాయం చేయలని సూచించారు. ట్రస్మాకు తాను ఎల్లపుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు దేవాబుషణం, ప్రధాన కార్యదర్శి తిరుపతి చారి, స్పాక్ పర్సన్ నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బ మహేష్, ఇప్ప పోచయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి చిలుకూరి రాధాకృష్ణ చారి, సురవర్ధన్ సోనీ, విశ్వశాంతి ప్రసాద్, అన్నపూర్ణ, సుదర్శన్ గౌడ్, చక్రపాణి, నాగేందర్, ముషీర్, సదానందం పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-దహెగాం

మండలంలోని దహెగాం, కొంచెవెల్లి, కమ్మరపల్లి, లగ్గామ్, గిరవెల్లి, ఐనం గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బీజేపీ మండలాధ్యక్షుడు రాపర్తి ధనంజయ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కోండ్ర తిరుపతి గౌడ్, దామోదర్ గౌడ్, లగ్గామ దామోదర్, ఎల్కరి బావాజీ, పసుల భీమన్న, సాయికృష్ణ, వెన్నంపల్లి సుధాకర్, గోమాషా శంకర్, దెబ్బటి సత్యనారాయణ, విజయ్, ప్రదీప్ పాల్గొన్నాడు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని పెంచికల్‌పేట్ గ్రామానికి చెందిన జమల్‌కార్ రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరామర్శించారు. సోమవారం ఎల్లూరు గ్రామానికి చెందిన నలగొండ సురేష్ తల్లి సుస్మిత మరణించడంతో ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు నాయకులు చౌదరి తిరుపతి, సాజిత్, కొండయ్య రామన్న పాల్గొన్నారు.

ఉచిత కంటి శిబిరానికి స్పందన

నవతెలంగాణ-కాగజ్‌నగర్



పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆస్పత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీ వ్యవస్థాపకులు, డా.కొత్తపల్లి శ్రీనివాస్, డా.కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితం కంటి పరీక్షలకు విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరంలో 39 మంది హాజరు కాగా వారిలో 18 మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ డా.వెంకటేష్, బియ్యాల శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్‌చార్జి గోపి పాల్గొన్నారు.

క్రికెట్ సీజన్-3ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని డేయిలీ క్రికెట్ టీం నిర్వహించిన క్రికెట్ సీజన్ త్రీని ఎమ్మెల్యే కోవలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువకులు క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడాకారులు ఎండతీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఆడాలని సూచించారు. ఆమెతో పాటు మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ అధ్యక్షుడు అజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ తుకారాం, బంబారా మాజీ సర్పంచ్ అయూబ్, తిర్యాణి మండలాధ్యక్షుడు జగదీష్, మండల వ్యాపారస్తులు గాదె ప్రవీన్, గాదె అవినాష్, గాదె విలాస్, డేయిలీ క్రికెట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని గుండి రోడ్డులో 3 లైన్ నుండి 5 లైన్ మారుస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు కాలనీలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ లక్ష్మీరాజం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గుండి రోడ్డు, సత్యసాయిబాబా ఆలయం, జూబ్లీ మార్కెట్ మార్కెట్ ప్రాంతంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

నూతన సీఎంఓను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

నవతెలంగాణ-నస్పూర్



కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో నూతన సీఎంఓగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కిరణ్ రాజ్‌ను గుర్తింపు సంఘం, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమీ రాజ్ కుమార్, శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌కే బాజీ సైదా, భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ రామచందర్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి అని అన్నారు. అన్ని ఏరియా ఆస్పత్రులలో డాక్టర్లను పూర్తిస్థాయిలో నియమించి వైద్య సేవలు మరింత మెరుగుపరిచి కార్మికులకు వైద్యాన్ని అందించాలని కోరారు.

పాలీసెట్ ఉచిత శిక్షణ తరగతులు

నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పాలీసెట్ ఉచిత బోధన తరగతులను నిర్వహించనున్నట్లు సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ తరగతులు 2025 ఏప్రిల్ 10 నుండి మే 10 వరకు సింగరేణి పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ-2025 పూర్తి చేసిన, ఇతర పాఠశాలల్లో చదువుతున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు కూడా అర్హులని తెలిపారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ విభాగాల్లో 3 సంవత్సరాల డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చునని అన్నారు. కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చునని అలాగే ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థల్లో ఉద్యోగావకాశాలు, స్వంతంగా పరిశ్రమ, వ్యాపారం స్థాపించి స్వయం ఉపాధి పొందవచ్చునని, పూర్తి వివరాలకు 9849215692 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

నిర్ణీత గడువు వరకు దరఖాస్తులు స్వీకరించాలి

- ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్



నవతెలంగాణ-జైపూర్

రాజీవ్ యువ వికాసంలో భాగంగా నిర్ణీత గడువు వరకు దరఖాస్తులు స్వీకరించాలని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెకర్ దుర్గాప్రసాద్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎప్రిల్ 14 వరకు ధరఖాస్తుల స్వీకరణకు గడువు ఉందని ఎలాంటి సందేహం ఉన్నా నివృత్తి చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు మండలలో రాజీవ్ యువ వికాసం కోసం అందిన దరఖాస్తుల వివరాలు అడిగి తెల్సుకున్నారు. అందిన దరఖాస్తుల్లో తప్పొపులు సరి చూడాలని తెలిపారు. ఈ క్రమంలో ధరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారితో ఆయన మాట్లాడిన ఆయన ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం ద్వార లబ్ధి పొంది స్వశక్తితో ఎదగాలని అన్నారు.

ఆర్‌ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయాలి

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఆర్కే-8 కాలనీ, సీసీసీలలో ఆర్‌ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసి మంచినీటిని సరఫరా చేయాలని టీబీజీకేఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి రక్షిత మంచినీటిని వేసవికాలం దృష్ట్యా సకాలంలో సరఫరా చేస్తూ, ప్రస్తుతం సరఫరా చేస్తున్న 45 నిమిషాల కాలవ్యవధి నుండి 60 నిమిషాల వరకు సరఫరా చేయాలని పేర్కొన్నారు. అంతేకాకుండా సీసీసీలో నిర్మిస్తున్న రాపిడ్ దావీటి ఫోర్స్ ఫిల్టర్ బెడ్ పనులు నత్త నడక సాగుతున్నాయని, పనులను వేగవంతం చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం

నవతెలంగాణ-జైపూర్

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కడుపు నింపేందుకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టిందని చెన్నూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు చల్ల రాంరెడ్డి అన్నారు. మంగళవారం సుద్దాల గ్రామంలోని రేషన్ షాపు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ దశల వారిగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాపు డీలర్ చంద్రగౌడ్, మేకల మహేందర్, రామగిరి మల్లయ్య, కొటారి దేవేందర్, కావిరి శంకర్, పోలు మధూకర్ గౌడ్, దునె పోశన్న, రత్న మల్లారెడ్డి, ముల్కల్ల ప్రకాష్, ఆసంపల్లి రమేష్ పాల్గొన్నారు.

ఆంక్షలు ఎత్తివేయాలని పోరాటం చేస్తే కేసులా..?

నవతెలంగాణ-జన్నారం

టైగర్‌జోన్‌లో అంక్షలు ఎత్తివేయాలని ముందుండి పోరాడినందుకే నాపై అటవి శాఖ అధికారులు అక్రమ కేసులు పెడుతున్నారని మాజీ ఎంపీటీసీ రియాజోద్దీన్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల మండలంలో టైగర్‌జోన్ అంక్షల ఎత్తివేతపై తాను మండలవాసులతో పాటుగా పోరాడి అంక్షలు సడలించడంలో విజయం సాధించామన్నారు. అదే దృష్టిలో పెట్టుకుని ఈ నెల 4న ఇసుక ట్రాక్టర్ విషయంలో జరిగిన గొడవలో ఎలాంటి ఫిర్యాదు లేకుండా బీట్ అధికారి, మేము కాంప్రమైజ్ అయినా మూడు రోజుల అనంతరం కావాలని అదే బీట్ అధికారితో రేంజ్ అధికారి నాపై అక్రమంగా కేసులు పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. నాపై చేస్తున్న ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. వెనుకుండి కొందరు నాపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అటవిశాఖలోని రేంజ్ అధికారితో నాకు, నా కుటుంబానికి ముప్పు ఉందని అన్నారు. ఈ విషయంలో ఫారెస్టు ఉన్నత అధికారులు దృష్టి సారించి నాకు న్యాయం చేయాలని కోరారు. నాపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు.

దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తి తీర్చడానికి కార్యాలయం ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు అదనపు కలెక్టర్ మోతిలాల్ తెలిపారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కరిమల వాటర్ ప్లాంట్ యజమాని చింతల శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-జన్నారం

అందరూ చట్టాలను గౌరవించాలని, వాటిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, సామాజిక ఉద్యమకారుడు ఆర్యవైశ్య మండల ఉపాధ్యక్షుడు వెలిచాల బ్రహ్మానందం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు చట్టాలపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రజల హక్కులు బాధ్యతలపై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో కోతుల బెడద నుంచి ప్రభుత్వ అధికారులు, ప్రజలను కాపాడాలని కోరారు.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్



సమావేశంలో మాట్లాడుతున్న వడ్డెపల్లి రాంచందర్

నవతెలంగాణ-నస్పూర్

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని మిలీనియంహాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో షెడ్యూల్డ్ కులాల జాతీయ కమీషన్ సంచాలకులు డా.జీ. సునీల్ బాబు, మంచిర్యాల, పెద్దపల్లి కలెక్టర్లు కుమార్‌దీపక్, కోయ శ్రీహర్ష, పెద్దపల్లి అదనపు కలెక్టర్ జల్ద అరుణశ్రీ, మంచిర్యాల, పెద్దపల్లి డీపీసీలు భాస్కర్, కరుణాకర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్రాసిటీ బాధితులకు సత్వరమే న్యాయం చేసి, పరిహారం అందించాలన్నారు. ఎఫ్ఐఆర్, కన్విక్షన్‌లకు సరైన విధంగా చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ కేసులలో 60 రోజుల లోగా చార్జ్‌షీట్ నమోదు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కులాంతర వివాహం చేసుకున్న వారిలో అర్హులకు త్వరితగతిన ప్రభుత్వం అందించే నగదును అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అట్రాసిటీ కేసులకు సంబంధించి జిల్లాలో 2022 వరకు పరిహారం అందించడం జరిగిందన్నారు. తదుపరి బడ్జెట్‌కు ఉన్నతాధికారులకు విన్నవించామన్నారు. ఎస్సీల అభివద్ధికి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామనా్రు. కులాంతర వివాహాలకు సంబంధించి 2024-25కి రూ. 35 లక్షల మంజూరు కాగా 14 జంటలకు అందించామన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద ఐదుగురిని ఎంపిక చేయగా, ముగ్గురికి నిధులు విడుదల చేశామని, ఆన్‌లైన్‌లో పత్రాలు సమర్పించిన వెంటనే మిగిలిన ఇద్దరికి నిధులు విడుదల చేస్తామన్నారు. డీసీపీ మాట్లాడుతూ జిల్లాలోని హత్య, అట్రాసిటీ కేసులకు సంబంధించి పోలీసు శాఖ పరిధిలో సమగ్రంగా విచారించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కోర్టు లేదని జాతీయ కమీషన్ దృష్టికి తీసుకువెళ్ళగా స్పందిస్తూ కోర్టు ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో జిల్లా అధికారులు,ఆర్డీఓలు , మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్, పెద్దపల్లి ఎ.సి.పి.లు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు శిక్షణ


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-లక్షెట్టిపేట

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలుకు రైతు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా ముందస్తు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లక్షెట్టిపేటలో జన్నారం, దండేపల్లి, లక్షెటిపేట, హాజీపూర్ మండలాల వ్యవసాయ, పౌరసరఫర, సహకార, రవాణా, మార్కెటింగ్, డీఆర్‌డీఏ, సెర్ప్ శాఖల, మెప్మా అధికారులతో కలిసి, యాసంగి 2024-25 వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు జరపాలన్నారు. యాసంగి 2024-25కి గ్రేడ్-ఏ రకానికి రూ. 2320/- గా, సాధారణ రకానికి రూ. 2300/- గా మద్దతు నిర్ణయించడం జరిగిందన్నారు. ధాన్యం తూకం వేయడానికి ముందే సంబంధిత రైతు నుంచి వ్యవసాయ అధికారి జారీ చేసిన కూపన్, బ్యాంకు పుస్తకం, ఆధార్ కార్డు, పట్టా పుస్తకములు నకలు తీసుకోవాలని వాటి వివరాలు ట్యాబ్‌లో నమోదు చేసి, రైతుకు రశీదు జారీ చేయాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తేమ శాతం 17% లోపు వచ్చిన తరువాతే తూకం వేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని నిబంధన మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇందులో జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, డీఆర్‌డీఓ కిషన్, పౌర సరఫరాల మేనేజర్ శ్రీ కల, తహసీల్దార్ దిలీప్ కుమార్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తుడుందెబ్బ నాయకులు

నవతెలంగాణ-జన్నారం

ఆసిఫాబాద్ జిల్లాలోని జోడేఘాట్‌లో ఈ నెల 12, 13, 14 తేదీల్లో నిర్వహించే తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు రాయి సీండం కాశీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరులతో వారు మాట్లాడారు. ఈ రాష్ట్ర మహాసభల్లో ఆదివాసీ హక్కుల సాధనపై చర్చిస్తామన్నారు. ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదివాసీ హక్కుల అమలు చేసి, ఆదివాసీలకు న్యాయం చేయాలన్నారు. వాటిపై 28 ఏళ్లుగా తుడుందెబ్బ పోరాటం చేస్తూనే ఉందన్నారు. హక్కుల కోసం ప్రభుత్వాలపై ఎనలేని పోరాటాలు చేస్తోందని పేర్కొన్నారు. ఆదివాసీ నాయకులంతా ఐక్యంగా ఉండి పోరాటాలు చేస్తేనే తమ హక్కులను సాధించుకోవచ్చు అన్నారు. జోడేఘాట్‌లో నిర్వహించే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలంటే, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయి సింగం సెంటర్ మేడి సోనేరావు, జిల్లా కార్యదర్శి మడావి జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన


కార్మికులకు అవగాహన కల్పిస్తున్న వైద్యుడు లోక్‌నాథ్

నవతెలంగాణ-నస్పూర్

వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్కే-7 గనిపై మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా వైద్య ఆరోగ్య విభాగం అధికారి డాక్టర్ లోకనాథ్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు నీరు ఎక్కువ తీసుకోవడం, తాజాగా దొరికే పండ్ల రసాలు ద్రవ రూపంలో ఆహారం తీసుకోవడం వలన మూత్ర పిండాలకు రక్షణ కలుగుతుందని అన్నారు. రోజుకు కనీసం మూడు నుండి ఐదు లీటర్ల నీళ్ల తాగాలని, రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులు, అధిక బరువు కలిగిన వారు కుటుంబ సభ్యులు ప్రతి ఆరు మాసాలకు ఒక మారు మూత్రపిండల పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగి వ్యక్తిగత జాగ్రత్త తప్పకుండా పాటించాలన్నారు. అనంతరం గని మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ డాక్టర్ సలహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, రక్షణ అధికారి సంతోష్ రావు, ఫిట్ సెక్రటరీ మారపల్లి సారయ్య, ఇంజనీర్ ప్రవీణ్, అండర్ మేనేజర్లు రవీందర్, రాము, లక్ష్మీ సుమ, సంక్షేమ అధికారి సంతన్ పాల్గొన్నారు.

పిల్లల ఎదుగుదలకు మొదటి వెయ్యి రోజులే ముఖ్యం

- బెల్లంపల్లి సీడీపీఓ స్వరూపారాణి


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీఓ స్వరూపరాణి

నవతెలంగాణ-తాండూర్

పిల్లల ఎదుగుదలలో మొదటి వెయ్యి రోజులే ప్రాముఖ్యతను సంతరించుకుంటాయని బెల్లంపల్లి సీడీపీఓ స్వరూప రాణి తెలిపారు. మంగళవారం రాజీవ్‌నగర్ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఈఓ మల్లేశంతో కలిసి సీడీపీఓ మాట్లాడారు. శిశువుల్లో మొదటి వేయ్యి రోజుల్లో మెదడు, శరీరం, ఎముకల కండరాల సాంద్రత పెరుగుతుందని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు అనుగుణంగా పోషక ఆహారాన్ని అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, ఏఎన్ఎం ప్రసన్న, ఏపీఎం నందకుమార్, అంగన్‌వాడీ టీచర్లు లీలారాణి, లక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ నెల 8 నుంచి 22 వరకు పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ రేష్మ తెలిపారు. అందులో భాగంగా మంగళవారం లక్షటిపేట-4, వీకర్ సెక్షన్ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రేష్మ, సూపర్‌వైజార్ మమత, అంగన్‌వాడీ టీచర్లు శంకరమ్మ, రాధిక పాల్గొన్నారు.

జన్నారం : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ మొదటి నెల నుంచి బిడ్డకు 2 సంవత్సరాలు వచ్చే వరకు ఉండె 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుజాత, సునీత, పార్వతి, ఆశా కార్యకర్త అంజూమ్ బాను పాల్గొన్నారు.

30 ఏండ్లుగా ముందుకు సాగని పెన్షన్ పెంపు

- పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

నవతెలంగాణ-జైపూర్

పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులకు పెన్షన్ పెంపు పథకం 30 ఏండ్లుగా ముందుకు సాగటం లేదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆవేధన వ్యక్తం చేశారు. పెద్దపల్లి ఎంపీగా సింగరేణి గని కార్మికుల యునిఫామ్ ధరించి సింగరేణి కార్మికుల విషయమై తన వాదన విన్పిస్తున్నారు. 35 సంవత్సరాల క్రితం సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు పెన్షన్ చెల్లించాలని డిమాండ్‌తో పదవీ విరమణ పొందిన కార్మికులు అతి తక్కువ పెన్షన్‌తో కుటుంబ అవసరాలను తీర్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని పార్లమెంటులో తన వాదన వినిపించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి పున:పరిశీలించాల్సిన అవసరం ఉండగా పథకం మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకు రిటైర్డ్ కార్మికుల న్యాయ పోరాటం చేస్తున్నారన్నారు. ఈ విషయమై మార్చి 12న జీరో అవర్‌లో ఆయన ప్రస్తావించారు. ఈ విషయమై కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ వివరణ ఇస్తూ కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ స్కీం (సీఎంపీఎఫ్ఓ) పెన్షన్ చెల్లింపుల విషయమై ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి ఉన్నత స్థాయి కమిటీ సమీక్షిస్తుందని తెలిపింది. అదే క్రమంలో హైలెవల్ కమిటీ 2025 జనవరి 17న ఈ విషయమై ట్రస్టీబోర్డ్ సభ్యులు సమీక్షించడం జరిగిందని ఈ విషయంలో సమీక్ష కొనసాగుతున్నట్లు వివరించారు.

టైలరింగ్ శిక్షణ తరగతుల సందర్శన

నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదిల్‌పేట్ గ్రామంలో నిర్వహిస్తున్న టైలరింగ్ కోర్స్ ఈ నెలతో ముగియనున్నందున సమితి అధ్యక్షురాలు స్వరూప రాణి దేవేందర్ మంగళవారం శిక్షణ తరగతులను సందర్శించారు. యువతి, యువకుల కోసం సమితి ఆధ్వర్యంలో అనేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారమన్నారు. మహిళలకు, యువతులకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం, బ్యూటిషన్, కంప్యూటర్ కోర్సులు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. కుట్టినవి విక్రయించడానికి హైదరాబాద్ శిల్పారామంలో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్, నాంపల్లిలో స్టాల్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో లేడీస్ క్లబ్ సభ్యులు కవిత, మనీ, సేవ సమితి కో-ఆర్డినేటర్ నెల్సన్, కమ్యూనికేషన్స్ కో-ఆర్డినేటర్ నరేష్, శిక్షకురాలు రజిత, అభ్యర్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

నవతెలంగాణ-జైపూర్



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తాగు నీరు. విద్యుత్ సౌకర్యం, మూత్రశాలలు, ప్రహరిగోడ, అదనపు గదులు తదితర వసతులు కల్పిస్తుందని అన్నారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని తెలిపారు. వేసవి ఎండలు ముదురుతున్నందున విద్యార్థులకు శుద్ధమైన తాగు నీటిని అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

చివరి ఆయకట్టు వరకు రెండు తడుల నీరందించాలి

నవతెలంగాణ-జన్నారం

జన్నారంలోని సింగరాయపేట తపాలపూర్ గ్రామాల్లో కడెం ప్రాజెక్టు ప్రధాన డిస్ట్రిబ్యూటరీ కాలువలు 19, 22 ద్వారా రైతులకు యాసంగి పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు మరో రెండు తడుల నీరందించాలని చింతగూడ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మల విజయ ధర్మ అన్నారు. మంగళవారం సింగరాయపేట గ్రామ శివారులో రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల ఏరియాలో దాదాపు 150 ఎకరాలకు ఇంకో రెండు తడుల నీరు అందిస్తే పూర్తి స్థాయిలో పంటలు పండుతాయన్నారు. లేకుంటే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి ఈ రెండు డిస్ట్రిబ్యూటరీల ద్వారా మరో రెండు తడుల నీటిని అందించి, పంటలు ఎండిపోకుండా చూడాలన్నారు. నీరు అందించకుంటే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. నీరు అందించి రైతులను ఆదుకోవాలి అన్నారు. కార్యక్రమంలో మామిడి భూమన్న, ఆకుల రవికుమార్, కొమరయ్య, రామన్న, లచ్చన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 10వ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్ సీసీసీలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఇస్తున్నట్లు డీజీఎం పర్సనల్ అరవిందరావుకు ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా పరిసర పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు సింగరేణి ఉన్నత పాఠశాల సీసీసీలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని, ఈ శిక్షణ తరగతులు ఏప్రిల్ 10వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

నవతెలంగాణ-జైపూర్

అర్హులైన నిరుపేదలకు అంజేసే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణ గౌడ్ సూచించారు. మండలంలోని గంగిపల్లి గ్రామంలో నిర్మాణాలు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులను మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణ పనులు చేపట్టాలని సూచించిన ఆయన సంబంధిత శాఖ అధికారులు లబ్ధిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కారోబార్‌తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లతో మాట్లాడిన ఆయన నిర్మాణపు పనుల్లో జాప్యం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

రికార్డులు అందించిన బీఎంఎస్

నవతెలంగాణ-కాగజ్‌నగర్



సిర్పూరు పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో మంగళవారం బీఎంఎస్ అనుబంధ యూనియన్ నాయకులు ఆదిలాబాద్ డెప్యూటీ లేబర్ కమిషనర్ రాజేశ్వరికి రికార్డులు అందించారు. త్వరలోనే ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా బీఎంఎస్ నాయకులు డీసీఎల్‌ను కోరారు. ఇందులో యూనియన్ కార్యదర్శి అన్నం రాజన్న, వర్కింగ్ అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గణపతి, నాయకులు నానాజీ, దేవేందర్ సింగ్, రాంకుమార్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ట్యాంకర్‌తో నీటి సరఫరా

నవతెలంగాణ-ఉట్నూర్



మండలంలోని శ్యామ్ నాయక్ తండ గ్రామపంచాయతీ పరిదిలోని శంకర్‌తండలో నీటి సమస్య ఉందని, ప్రజలు తెలిపిన వివరాల మేరకు నవతెలంగాణ పేపర్‌లో ప్రచురిస్తే దిగి వచ్చిన అధికారులు మరుసటి రోజు నుంచి గ్రామపంచాయతీల్లో నీళ్ల ట్యాంకర్‌తో సరఫరా చేస్తున్నారు. ఎండ కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీళ్ల సమస్యను పరిష్కారం చేస్తున్నామని శ్యామ్ నాయక్ తండ గ్రామపంచాయతీ కార్యదర్శి సాజియా సుల్తానా అన్నారు.

బంగారు గొలుసు చోరీ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలోని కాపువాడలో మంగళవారం ఉదయం మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితురాలు రోజా రమణి వివరాల ప్రకారం ఉదయం ఆరు గంటల సమయంలో ఇంటి ముందు ముగ్గు వస్తున్నాను. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు మాస్కులు ధరించి వచ్చి మా ఇంటిముందున్న పూల చెట్టు నుంచి పూలు కోసుకుంటామని చెప్పి ఒక కవర్ అడిగారు. కవర్ ఇస్తున్న సమయంలో ఒక్కసారిగా మెడలో నుంచి గొలుసు అపహరించుకెళ్లారు. ఈ గొలుసు 3 తులాలు ఉంటుందని, గత రెండు రోజుల నుండి ఆ ఇద్దరు వ్యక్తులు కాలనీలో సంచరిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాల్య వివాహంపై కౌన్సెలింగ్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని గుండి గ్రామంలో బుధవారం జరుగుతున్న బాల్య వివాహం గురించి తెలుసుకున్న మండల తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే అధికారులతో కలిసి అక్కడికి వెళ్లి మైనర్ బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇరువైపులా కుటుంబ సభ్యులు, పురోహితుల పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి రెండేండ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించడం జరుగుతుందన్నారు. బాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 18 ఏండ్ల వరకు చదివించి తరువాతనే వివాహము చేయాలని సూచించారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1098 కు తెలియజేయాలన్నారు. కౌన్సిలింగ్ నిర్వహించి బాలికను తాత్కాలిక వసతి నిమిత్తం జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్‌కు తరలించారు. ఇందులో చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్‌కుమార్, సూపర్‌వైజర్ లైలా, కౌన్సిలర్ చంద్రశేఖర్, రవళి, పోలీస్ కానిస్టేబుల్ పండిత్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-ఉట్నూర్

ఉమ్మడి జిల్లాల ఆశ్రమ, గురుకులాల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గిరిజన శిక్షణ సహాయం పథకం ద్వారా రెండు సంవత్సరాలు ఇంటర్మీడియట్ ఎంపీసీలో అడ్మిషన్స్, ఉచిత ఐఐటీ, జేఈఈ శిక్షణకై ఎంపిక పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం కేబి కాంప్లెక్స్‌లో 586మంది విద్యార్థులకు 3 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కొనసాగే సమయంలో కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. పరీక్ష సమయం కంటే గంట ముందు నుంచే విద్యార్థులను లోనికి అనుమతించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఏఎన్ఎంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. గిరిజన శిక్షణ సహాయం ఐఐటీ, జేఈఈ, ఎంసెట్ పరీక్షకు 586 అప్లై చేయగా పరీక్షకు 538 విద్యార్థులకు మంది హాజరు కాగా, 48 మంది గైర్హాజరైనట్లు ఐటీడీ ఏపీఓ ఖుష్బు గుప్తా తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని పరిశీలించి భయం లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

డీఫ్యాక్టో సీఎంలా వ్యవహరించడం శోచనీయం



నవతెలంగాణ-నిర్మల్

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీ మీనాక్షి నటరాజన్ డీఫ్యాక్టో సీఎంలా వ్యవహరించడం శోచనీయమని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆమె ఏకంగా సచివాలయానికి వచ్చి మంత్రులతో కలిసి హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూముల వ్యవహారాన్ని సమీక్షించడాన్ని రేవంత్‌రెడ్డి ఇక డమ్మీ సీఎం అనేది స్పష్టమైపోయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనా పగ్గాలను రాహుల్ గాంధీ తన చేతిలోకి తీసుకున్నట్టుగా అర్థమవుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకున్న కొత్తలో మీనాక్షి నటరాజన్ ప్రభుత్వ వ్యవహారాల్లో తాను జోక్యం చేసుకోనని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఆమె మాట తప్పి ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఏకంగా సచివాలయానికి రావడం వెనక రాహుల్ గాంధీ ఆదేశాలు ఉన్నాయని తేలిపోయిందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోనే తన నివాసంలో ఉండగా, మీనాక్షి నటరాజన్ ఏకంగా సచివాలయానికి వచ్చి మంత్రులతో కలిసి రివ్యూ చేయడాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఇక ఒట్టి కోరలు లేని పాము అని అర్థం చేసుకోవాలని ఎద్దేవా చేశారు. జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ తమ విధానమంటున్న కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమని కార్యక్రమాలను నిర్వహిస్తూ, పాదయాత్రలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ విధానం ఓ నినాదంగానే మిగిలిపోయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సర్కారును రాహుల్ గాంధీ రిమోట్ కంట్రోల్ ద్వారా నడిపించాలని అనుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, ఆకుల కార్తీక్, సుంకరి సాయి, నరేందర్, నవీన్, పద్మాకర్, సత్యం చంద్రకాంత్, ముత్యంరెడ్డి, జమాల్, ముత్యం పాల్గొన్నారు.

దేశంలో అప్రజాస్వామిక పాలన

- కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి సుగుణ

నవతెలంగాణ-రెబ్బెన

దేశంలో బీజేపీ అప్రజాస్వామిక, నియంతృత్వ పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ అన్నారు. మంగళవారం మండలం గంగాపూర్ గ్రామ పంచాయతీ జరిగిన జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అప్రజాస్వామిక నియంతృత్వ పాలన కొనసాగిస్తున బీజేపీ విధానాలను ఎండగట్టాలన్నారు. నిండు పార్లమెంట్ సభలో కేంద్ర మంత్రి అమిత్‌షా బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవహేళన చేస్తూ మాట్లాడారని తెలిపారు. ఈ దేశపు రాజ్యాంగన్ని మర్చాలని పదేపదే ప్రయత్నిస్తున్న బీజేపీ. ఆర్ఎస్ఎస్ విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన స్వేచ్ఛ సామాజిక సమానత్వాన్ని బీజేపీ ప్రభుత్వం నుండి కాపాడాలన్నారు. అనంతరం రాజ్యాంగ పిటికను చదివి ప్రజలు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బెజ్జూర్ : సంవత్సర కాలం జరిగే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ కో ఆర్డనేటర్‌గా మాజీ జెడ్పీ చైర్మన్ సిడం గణపతి నియామకమయ్యారు. అలాగే మండలలకూ పలువురిని కన్వీనర్స్, కో ఆర్డినేటర్లులగా నియమిస్తు డీసీసీ అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ చేశారు. సిర్పూర్ నియోజకవర్గంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని మండలాలకు కన్వీనర్లు, కో ఆర్డినేటర్లులను డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్ ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు.

పెంచికల్‌పేట్ : మండలంలోని కమ్మర్‌గాం, జిల్లెడ, మురళీగూడ గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పీఠికపై ప్రజలు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అప్రజస్వామిక నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారు. అంబేద్కర్ స్వేచ్ఛా, సామాజిక, సమానత్వాన్ని బీజేపీ ప్రభుత్వం నుండి కాపాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మధునయ్య, చంద్రమౌళి, నాయకులు సముద్రాల రాజన్న, సదాశివ్, ఆత్రం బాపు, బాబురావు, శంకర్‌గౌడ్, ఇలియాస్ పాల్గొన్నారు.



రెబ్బెన సంవిధాన్ ర్యాలీలో పాల్గొన్న ఆత్రం సుగుణ

బీజేపీ వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

నవతెలంగాణ-నిర్మల్

కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక ఫాసిస్టు విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ, ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశ కార్మికవర్గ భద్రత కోసం, మంచి వేతనం కోసం ట్రెడ్ యూనియన్ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే, వారి సమస్యలు పట్టించుకోకుండా 44 చట్టాలను సవరించి, నాలుగు 4 కోడ్‌లుగా మార్చి, కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక చట్టాలలో సంస్కరణ కార్పొరేట్ల ప్రయోజనాలకు అనుకులంగా ఉందని మండిపడ్డారు. కార్మిక వ్యతిరేక ఫాసిస్టు విధానాలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని, అలాగే మరోవైపు దేశవ్యాప్తంగా రైతులు కనీస మద్దతు ధర కోసం, గిట్టుబాటు ధరల చట్టపరమైన హామీ రుణ రద్దు కోసం సంవత్సరాల తరబడి పోరాడుతున్నారని తెలిపారు. మోడీ సర్కార్ అనుసరిస్తున్న మత విద్వేష రాజకీయాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్. రామలక్ష్మణ్, ఎం.బక్కన్న, కే.లక్ష్మి ఎస్.గంగన్న, వి.మహేందర్, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.లక్ష్మీ ఏఐయూకేఎస్ జిల్లా నాయకులు జక్కుల రాజన్న, అడ్డకట్ట శంకర్, భీమ్‌రావు, గోరేభాయ్, ఫెరోజ్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు

తాగునీటి సమస్య లేకుండా చూడాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని 15 మండలాల మండల పరిషత్ అభివద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందితో తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనుల కల్పన పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు లేకుండానే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీరు అందించాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్లు, మోటార్లు, గేట్ వాల్ వంటి మరమ్మత్తులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని తెలిపారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల ఉపాధి హామీ పని దినాలు కల్పించాలని, పనులు జరిగే ప్రదేశంలో ఉపాధి కూలీల కొరకు నీడ, తాగునీరు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్ల సౌకర్యాలు కల్పించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ దత్తారావు, డీపీఓ బిక్షపతి, డీటీడీఓ రమాదేవి, జెడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, ఏపీడీ రామకృష్ణ అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసానికి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వరరావులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించి అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ నెల 14వ వరకు దరఖాస్తుకు అవకాశం ఉందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను, ఓబీఎంఎంఎస్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను పరిశీలించి పథకం నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇందులో షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈడీ సజీవన్, తహసీల్దార్ రోహిత్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఈ-డిస్ట్రిక్ మేనేజర్ గౌతమ్‌కుమార్ పాల్గొన్నారు.

కార్మికుల పనివేళలు మార్చాలి

నవతెలంగాణ-రెబ్బెన



ఎండ తీవ్రత దృష్ట్యా బెల్లంపల్లి ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పనివేళలు మార్చాలని, కార్మికులకు ఓఆర్ఎస్, మజ్జిగ, చల్లటి తాగునీరు అందించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై మంగళవారం బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోగే ఉపేందర్, గోలేటి బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయుళ్ల నరసయ్య మాట్లాడుతూ కాంట్రాక్టర్‌లదే కరుణిస్తేనే జీతాలైనా, ఉద్యోగ భద్రత అన్న పరిస్థితి నెలకొందన్నారు. రోజు రోజుకు కాంట్రాక్ట్ కార్మికులపై వేధింపులు పెరిగిపోతున్నాయన్నారు. కాంట్రాక్టర్ మారినా కార్మికులకు మార్పువద్దని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలనెల 7వ తేదీలోగా వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఇందులో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు నంది శేఖర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్‌టౌన్ : రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల యువతకు సాధికారత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీ వరకు గడువు పొడగించిందని తెలిపారు. దరఖాస్తు ఫారాలను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లలో అందజేయాలని సూచించారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఉట్నూర్



పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్ వద్ద చలివేంద్రాన్ని మంగళ సీఐ మొగిలి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రతను చూసి యువ నాయకుడు అజ్మీరా జయచంద్ర చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చల్లటి తాగునీరును ప్రజలు వృధా చేయకుండా వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏడో తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-ఉట్నూర్



పట్టణంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో మంగళవారం ఏడో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తమ భావాలను, ఉపాధ్యాయులతో వారి సఖ్యతను, తమ మాటలలో వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉట్నూర్ ఎంఈఓ రాపెల్లి ఆశన్న పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితేనే భవిష్యత్‌లో బాగు పడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

యువ కార్మికులను సెక్యూరిటీగార్డులుగా నియమించాలి

నవతెలంగాణ-రెబ్బెన



ప్రయివేటు సెక్యూరిటీ గార్డు టెండర్లన్నీ రద్దు చేసి సింగరేణి వ్యాప్తంగా సింగరేణిలో ఉన్న అర్హత గల యువ కార్మికులను సెక్యూరిటీ గార్డులుగా నియమించాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ భాస్కర్ రెడ్డికి ఈ విషయమై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్, ముంబైకి చెందిన కాంట్రాక్టర్‌లకు టెండర్‌లు ఇచ్చి సింగరేణి ధనాన్ని సింగరేణి యాజమాన్యం వధా చేస్తోందన్నారు. సరిగా పనిచేయరని సాకు చెప్పి ప్రైవేట్ కాంట్రాక్టర్‌లకు సెక్యూరిటీగార్డు టెండర్లు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. సింగరేణిలో కేసీఆర్ ప్రవేశపెట్టిన కారుణ్య నియామకాల ద్వారా సుమారు 15 వేల మందికి కార్మికులు అవకాశం కల్పించవచ్చన్నారు. యువ కార్మికులు అనారోగ్య పరిస్థితులలో అండర్ గ్రౌండ్‌లో చేయలేకపోతూ డిస్మిస్ కావడానికి సింగరేణి యాజమాన్యం కారణమవుతుందన్నారు. ఇప్పటికైనా యువ కార్మికులను సింగరేణిలోని అన్ని ఏరియాలలో నియమించాలన్నారు. లేని పక్షంలో యువ కార్మికులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇందులో టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధరావత్ మంగీలాల్, ఏరియా కార్యదర్శి అలవేని సంపత్, సెంట్రల్ కమిటీ నాయకులు ఓరం కిరణ్, ఫిట్ కార్యదర్శులు మెరుగు రమేష్ గాజవేని శ్రీనివాస్, కమిటీ సభ్యులు చంద్రయ్య పాల్గొన్నారు

రైతులకు బోర్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-నార్నూర్



రైతులకు వ్యవసాయ పొలంలో పంటలు పండించడానికి బోర్లు మంజూరు చేయాలని డీఆర్డీఓ రవీందర్ రాథోడ్‌ను దళిత హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు జాదవ్ శేఖర్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రానికి వచ్చిన ఆయనకు ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మాలేపూర్ గ్రామ పంచాయతీలో ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద గత ఏడాది బోర్లు మంజూరు అయినట్టు ఖంపూర్ గ్రామ పంచాయతీలో కూడా రైతులకు బోర్లు మంజూరు చేయాలని కోరారు. దీనికి డీఆర్డీఓ సానుకూలంగా స్పందించి బోర్లు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇందులో ఎంపీడీఓ జవహర్‌లాల్ ఉన్నారు.

గిరిజన డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలలో 2025-26 సంవత్సరానికి గాను డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనట్టు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శివ కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ పాసైన గిరిజన విద్యార్థులు అడ్మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. బీఏ (హెచ్‌ఈపీ), బికామ్ (సీఏ), బీఎస్సీ (బీజెడ్‌సీ), డాటా సైన్స్, స్టాటిస్టిక్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వివరాలకు 9849390495, 8309511010, 79010 97689లలో, వెబ్‌సైట్ టీటీడబ్ల్యూఆర్డీసీఎస్.ఏసీ.ఇన్‌లో సంప్రదించాలని కోరారు.

నేడే విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-రెబ్బెన

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఆదర్శకాలనీ, శ్రీరామకాలనీ, ప్రధాన రహదారి ప్రాంతంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ఏఈ ఇమ్రాన్ ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాంపూర్ పాఠశాలలో ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని రాంపూర్(టి) ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది. కార్యక్రమానికి ఎంఈఓ శ్రీనివాస్, జైనథ్ కాంప్లెక్స్ హెచ్ఎం లస్మన్న, ప్రముఖ పారిశ్రామికవేత్త మాధవ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దాదాపు 32 రకాల వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొని, వంటకాలను కొనుగోలు చేసి రుచులను చూశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరకుమార్ ఉపాధ్యాయులు విఠల్, సురేష్, హేమలత, తల్లిదండ్రులు గంగన్న, స్వామి, వెంకన్న, రవీందర్, శ్రీకాంత్, భూమన్న, అశోక్, శ్రీనివాస్, దత్తు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మండలంలోని మోసం పంచాయతీ పరిధిలోని ఆరెగూడ ప్రధాన రహదారిపై పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండల తీవ్రత అధికమవుతుండడంతో ప్రధాన రహదారి గుండా వెళ్లేవారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రత్యేకాధికారి పర్శ చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో కార్యదర్శి రాజేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

డీఈఓ శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఈఓ శ్రీనివాస్‌రెడ్డిని హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే నేతృత్వంలోని సేవా సమితి సభ్యుల బృందం సన్మానించారు. మంగళవారం పట్టణంలోని ఎసెస్సీ స్పాట్ సెంటర్ సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సేవా సమితి చేపడుతున్న సాహిత్య కార్యక్రమాల వివరాలను డీఈఓకు వివరించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కార్యవర్గ సభ్యులు పొన్నారి మహేష్, రాగీ సాంబన్న, దారట్ల శ్రీనివాస్, ప్రధాన్ భాస్కర్ ఉన్నారు.

గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్

నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై గైర్హాజరు కార్మికులకు గని మేనేజర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. అండర్ గ్రౌండ్ ఉద్యోగులు 16 కన్న తక్కువ, సర్ఫేస్ ఉద్యోగులు 20 మాస్టర్లు కన్న తక్కువ డ్యూటీలు చేసిన ఉద్యోగులకు ఉదయం, మధ్యాహ్నం మేనేజర్ కార్యాలయంలో ఇచ్చారు. గైర్హాజరు వల్ల కంపెనీకి, ఉద్యోగుల కుటుంబాలకు జరిగే నష్టాన్ని వివరించారు. 51 మంది ఉద్యోగులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇందులో వెల్ఫేర్ ఆఫీసర్ భార్గవ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతీయ కార్యదర్శిగా అల్లి రాజేందర్

నవతెలంగాణ-మందమర్రి

జీఎం కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఆల్ ఇండియా కోల్ వర్కర్ ఫెడరేషన్‌కు జాతీయ కార్యదర్శిగా అల్లి రాజేందర్ ఎన్నికైన సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. తమతో పని చేసే వర్కర్ చిన్న వయసులోనే జాతీయస్థాయి నాయకుడిగా ఎదగడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో సింగరేణి సమస్యలను కోల్ ఇండియా స్థాయిలో తీసుకువెళ్లడానికి మరో అవకాశం దొరికిందని అభిప్రాయపడ్డారు. అనంతరం సన్మాన గ్రహీత రాజేందర్ మాట్లాడుతూ ఒక కార్మిక సంఘంలో పనిచేస్తూ కార్మిక సంఘాలను బలోపేతం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. జాతీయ కార్యదర్శిగా అత్యున్న స్థాయికి చేరడానికి ప్రతి విషయంలోనూ తనకు తోడున్న వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

బుగ్గగూడెంలో పోషన్ పక్వాడ్

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని బుగ్గగూడెం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధిక ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం నుంచి ఈనెల 22 వరకు ప్రతి రోజు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అనంతరం గర్భిణులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తినాల్సిన ఆహారం, వైద్య పరీక్షలు, బిడ్డ పుట్టిన తర్వాత ముర్రుపాలు, తల్లిపాల ఆవిష్యకత గుర్తించి వివరించారు. ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటుగా అదనపు ఆహారం, ప్రతి నెల పిల్లల బరువులు, పెరుగుదల పర్యవేక్షణపై వివరించారు. అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఇందులో అంగన్వాడీ టీచర్ రాజమణి, హెల్పర్, ఆశా పావని, గర్భిణులు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి

నవతెలంగాణ-మందమర్రి

సన్న బియ్యం విషయంలో ఏమైనా సమస్యలుంటే అధికారుల దష్టికి తీసుకురావాలని తహసీల్దార్ సతీశ్‌కుమార్ అన్నారు. మంగళవారం మొదటి జోన్‌లోని పొన్నగంటి సుగుణ లింగయ్య దంపతుల ఇంటికి డీటీ రవీందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గణపతి రాథోడ్ కలిసి వెళ్లి సన్న బియ్యంతో వండిన భోజనాన్ని రుచి చూసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధనికులు తినే సన్నబియ్యం పేద ప్రజలకు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తుందన్నారు.

నేడు ఎస్సీ సంఘాల నాయకులతో సమావేశం

నవతెలంగాణ-నిర్మల్

డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఈనెల 14న ఉన్నందున బుధవారం ఎస్సీ సంఘాల నాయకులతో కలిసి సమావేశం నిర్వహిస్తున్నట్టు షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి వి.రాజేశ్వర్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు ఎస్సీ సంఘ నాయకులు హాజరై తగిన సలహాలు, సుచనలు ఇవ్వాలని కోరారు.

నిరుపేద విద్యార్థులకు పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వరం



సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అనాథ పిల్లలు, నిరుపేద విద్యార్థులకు 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు ఉచిత విద్యను అందిస్తున్న పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కిష్టన్న, వి.అశోక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. హైదరాబాద్‌లోని ప్రగతినగర్‌లో పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రగతి విద్యా సంస్థలో అడ్మిషన్ పొందడానికి ఈనెల 24న నిర్వహించబోయే టాలెంట్ టెస్ట్ రాయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ టాలెంట్ టెస్ట్ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. 5వ, 6వ, 7వ తరగతిలో అడ్మిషన్లకు పరీక్ష రాయడానికి గూగుల్ ఫాం ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ విషయంలో ఏవైనా అనుమానాలు ఉంటే టీఎస్‌యూటీఎఫ్ జిల్లా బాధ్యుల సెల్ నెంబర్లు 9493001171, 9490357438 లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు సి.లక్ష్మణ్‌రావ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.సురేఖ, టి.సూర్య కుమార్, కోశాధికారి కె.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు సి.విలాస్, ఇ.శివన్న, ఎ.స్వామి, గౌస్ మొహియుద్దీన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కె.శంకర్, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు పీఆర్టీయూటీఎస్ నాయకుల సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న పీఆర్టీయూ సంఘం నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కలెక్టర్ రాజర్షిషా ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డును అందుకున్న సందర్భంగా పీఆర్టీయూ నాయకులు మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. జిల్లాలో ఆరోగ్య పాఠశాల పేరిట వినూత్న కార్యక్రమాన్ని అమలు చేసి విద్యార్థులకు ఆరోగ్యకర జీవనశైలిని అలవాటు చేయడంలో చేసిన కృషికి గాను స్కోచ్ అవార్డుకు ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పాఠశాల కార్యక్రమం విజయవంతం కావడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్ము కృష్ణ కుమార్, నరసింహస్వామి, జిల్లా గౌరవాధ్యక్షులు గోవర్ధన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజు చాప్డే, ఎస్.వినోద్‌రెడ్డి, బాలచందర్, వై.వినోద్‌రెడ్డి, వివిధ మండలాల బాధ్యులు పిల్లి కిషన్, దేవరావు, నితిన్, తుల శ్రీనివాస్, మహేందర్ యాదవ్, రాష్ట్ర బాధ్యులు సంతోష్, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రాఘవేంద్ర, పసుల ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

అమ్మ జ్ఞాపకార్థం పండ్లు పంపిణీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తమ అమ్మగారి జ్ఞాపకార్థం కుమారులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రానికి చెందిన గాజరి మణెమ్మ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం కేఆర్కే కాలనీలో ఉన్న వృద్ధాశ్రమంలో పండ్లను, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులు ఆశీర్వచనాలను స్వీకరించారు. అమ్మ జ్ఞాపకార్థం సేవా చేయడం ఆనందంగా ఉందని కుమారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుమారులు గాజరి జగదీష్, గాజరి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు గాజరి శ్రీకాంత్, తిరుపతి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రానికి చెందిన కినాకే ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎంపీ గోడం నగేష్ మంగళవారం మండల నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, భార్య పిల్లలను ఓదార్చారు. చిన్న వయస్సులో రోడ్డు ప్రమాదం జరిగి చికిత్స పొందుతూ మరణించడం బాధ కలిగే విషయమే అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, కుటుంబానికి తన వంతు సహకారం అందించి, ఆదుకుంటానని అన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ రాజు, నాయకులు అరుణ్ కుమార్, నారాయణ, సదానందం, సుధాకర్ యాదవ్ ఉన్నారు.

గరీబీ హటావో..కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

గరీబీ హటావో అనేది కాంగ్రెస్‌తోనే సాధ్యమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ సోమ భీమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం సోన్ మండలంలోని కూచన్‌పల్లిలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం సన్న బియ్యం తినే రోజులు వచ్చాయంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమన్నారు. అందుకే గరీబీ హటావో అనేది కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. ఈ పథకాన్ని పేద, మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి రేషన్ బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సోన్ మండలాధ్యక్షులు మధుకర్, అంబేకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

నవతెలంగాణ-భైంసా



మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని రూరల్ ఏఎస్సై లక్ష్మణ్ సూచించారు. బైంసా మండలంలోని ఇలేగాం రహదారిపై వాహన తనిఖీలు చేపట్టిన సందర్భంగా మాట్లాడారు. ప్రమాదాల నివారణకే తనిఖీలు చేపట్టినట్టు ఆయన వెల్లడించారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, సంబంధిత పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. వాహన తనిఖీల్లో మహిళ కానిస్టేబుళ్లు రజిత, స్వప్న పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

నవతెలంగాణ-జైనథ్

ఆదిలాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం మండలంలోని కాప్రి, సుందరగిరి, మాండగడ, గిమ్మ, లక్ష్మీపూర్ గ్రామాల్లో పాదయాత్ర చెపట్టి ఇంటింటికి వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.